# చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు : సీఐ వెంకటనారాయణ హెచ్చరిక

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని పలు పతంగుల విక్రయ దుకాణాలను గురువారం తనిఖీ చేసిన ఆయన, వ్యాపారులకు కీలక సూచనలు చేస్తూ ముందస్తు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నైలాన్ మరియు సింథటిక్ పదార్థాలతో తయారయ్యే చైనా మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందని తెలిపారు. ఈ మాంజా కారణంగా గాలిపటాలు ఎగురవేసే చిన్నారులతో పాటు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు తీవ్ర గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గాలిలో ఎగిరే



పక్షుల ప్రాణాలకు ఈ మాంజా ఉరితాడుగా మారుతోందని వివరించారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలను రహస్యంగా నిల్వ చేసినా లేదా విక్రయించినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పండుగ పేరుతో ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని, కేవలం పత్తితో తయారైన (కాటన్) దారాన్ని మాత్రమే వాడాలని సూచించారు. దుకాణదారులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి : వైద్యధికారి రాజ్ కుమార్

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే శాశ్వత వైకల్యం బారిన పడకుండా ఉండవచ్చని సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ రాజ్ కుమార్ అన్నారు. గురువారం పీహెచ్‌సీ ఆవరణలో వైద్య సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. చర్మంపై రంగు మారిన మచ్చలు ఉండి, అక్కడ స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. కుష్టు వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలను వీడాలని, ఇది శాపం కాదని, కేవలం బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుష్టు వ్యాధికి ఎండీటీ మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, నిర్ణీత కాలం




పాటు మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలని ఆదేశించారు. ఎవరైనా వ్యాధి లక్షణాలతో బాధపడుతుంటే వారి వివరాలను గోప్యంగా ఉంచి చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. కుష్టు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# పథకం పేరిట పక్కదారి.. ఉపాధి హామీ చట్టంపై కేంద్రం కుట్ర

**- చట్టాన్ని రద్దు చేస్తే ఊరుకోం: రైతు, కూలీ సంఘాల హెచ్చరిక**

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో 'భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్' పేరుతో కొత్త స్కీమ్‌ను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని రైతు, వ్యవసాయ కూలీ సంఘాల నేతలు మండిపడ్డారు. గురువారం బోధన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐయూకేఎస్, ఏఐపీకేఎంఎస్ ఉమ్మడి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐయూకేఎస్ జిల్లా నాయకులు పడాల శంకర్, కూలీ సంఘం మండల కార్యదర్శి గంధం సీతారాం మాట్లాడుతూ.. ఉపాధి హామీ అనేది ఒక చట్టమని, దీని ద్వారా పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి పొందే హక్కు కూలీలకు ఉంటుందని గుర్తు చేశారు. కేంద్రం ఇప్పుడు దీనిని 'స్కీమ్' (పథకం)గా మార్చడం ద్వారా ఆ జవాబుదారీతనం నుంచి



తప్పుకోవాలని చూస్తోందని ఆరోపించారు. చట్టాన్ని స్కీమ్‌గా మారిస్తే పని దినాల గ్యారెంటీ ఉండదని, కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఈ చట్టం కింద కేంద్రం 90 శాతం నిధులు భరించేదని, ప్రస్తుత మార్పులతో కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాలపై 40 శాతం భారాన్ని నెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో గత ఏడాది 12.50 కోట్ల పనిదినాలు కల్పిస్తే, ఈ ఏడాది ప్రభుత్వం దానిని 7.50 కోట్లకు తగ్గించడమే ఈ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నానికి నిదర్శనమన్నారు. యంత్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కూలీలకు ఈ చట్టం ఒక రక్షణ కవచం లాంటిదని, దానిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేద కూలీల పొట్ట కొడుతోందని ధ్వజమెత్తారు. త్వరలోనే ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు సిహెచ్ రమేష్, నాగేష్, ఎల్లప్ప, శంకర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నిక అయిన సర్పంచిలను గౌరవించి, అభినందనలు తెలిపిన

**- ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ**

**- అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య.**









**బజార్ హత్నూర్, డిసెంబర్ 18(డిడి9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బల పర్చి గెలిచిన కొత్తసర్పంచులకు గురువారం రోజు శుభాకాంక్షలు తెలుపుతా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిహత్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్గా అడే షీలా, ఉప సర్పంచ్ నిఖిల్, బజార్ హత్నూర్ మండలం లోని పిప్పిరి సర్పంచ్ లింగారెడ్డిని,గిర్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూసల ప్రియాంకని, ఉప సర్పంచ్ రాజు యాదవ్ నివిజయ%శీ%లు సాధించిన మేరకు వారి వద్దకు వెళ్లి శాలువతో సన్మాని%శీ%చారు. ఆయన వెంట పలువురు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి 'కోటి' భరోసా

**- ఎస్.బి.ఐ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన సీపీ సాయి చైతన్య**




**నిజామాబాద్, డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** విధి నిర్వహణలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబానికి పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద రూ. ఒక కోటి రూపాయల భారీ ఆర్థిక సాయం అందింది. గురువారం నగరంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ పి.సాయి చైతన్య చేతుల మీదుగా బాధిత కుటుంబానికి ఈ క్లెయిమ్ చెక్కును అందజేశారు. నిజామాబాద్ సి.సి.ఎస్. పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎంపల్లి ప్రమోద్ కుమార్ ఈ ఏడాది అక్టోబర్ 18న విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా మరణించారు. ఆయన ఎస్.బి.ఐలో కలిగి ఉన్న 'పోలీస్ శాలరీ ప్యాకేజీ' ఇన్సూరెన్స్ నిబంధనల ప్రకారం.. పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కింద కోటి రూపాయల పరిహారానికి అర్హత సాధించారు. దీనికి సంబంధించిన ప్రక్రియ పూర్తి కావడంతో సదరు మొత్తానికి సంబంధించిన చెక్కును ప్రమోద్ కుమార్ భార్య ప్రణితకు సీపీ అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, వారి కుటుంబాలకు శాఖా పరంగానూ, బ్యాంకింగ్ ఒప్పందాల ద్వారాను పూర్తి స్థాయిలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సి.హెచ్.రవి కిరణ్, రీజినల్ మేనేజర్ కె. మహేశ్వర్, చీఫ్ మేనేజర్ ఎన్.ఎన్.వి. సోమేశ్వర్ రావు, గంగాస్థాన్ బ్రాంచ్ మేనేజర్ ఎన్. శ్రీవిధ్య, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం: సీపీ పి. సాయి చైతన్య

**- 21న జాతీయ మెగా లోక్ అదాలత్**

**నిజామాబాద్, డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ. ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో పాల్గొని పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో పరిష్కరించుకోవాలని కోరారు. ఇందులో చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు వంటి వాటిని రాజీ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు ముగించుకోవడం వల్ల న్యాయస్థానాల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా సమయం, ధనం ఆదా అవుతుందని సీపీ పేర్కొన్నారు. ఇది పూర్తిగా శాంతియుత పరిష్కార విధానం కావడంతో, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో వివాదాలకు ముగింపు పలికే అవకాశం ఉంటుందని వివరించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.




## ప్రజల సహకారంతోనే ఎన్నికలు ప్రశాంతం : సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్, డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగియడం పట్ల నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి బుధవారం వరకు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సహకరించిన రాజకీయ పార్టీలకు, ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ ఎనలేని కృషి చేశారని సీపీ కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమించి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించడం వల్లే ఎన్నికలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ప్రజలు మరియు పోలీసుల మధ్య నెలకొన్న సత్సంబంధాలు, సమన్వయం కారణంగానే ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందని ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు చైతన్యంతో వ్యవహరించి, పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించడం వల్లే శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని సీపీ స్పష్టం చేశారు.




## గులాబ్ తాండకొత్త సర్పంచ్ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.



**బజార్హత్నూర్, డిసెంబర్ 18 (డిడి9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని బజార్ హత్నూర్ మండలంగులాబ్ తాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన రాథోడ్ లక్ష్మీ బాయి గోవింద్ రావ్లను గురువారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు.

# ఈ కేవైసీ చేసుకుంటే రేషన్ బంద్ సివిల్ సప్లై కమిషనర్ కీలక వ్యాఖ్యలు క్లారిటీ ఇదే




రేషన్ కార్డు ఈ కేవైసీపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ఈ కేవైసీ చేసుకుంటే రేషన్ బియ్యం నిలిపివేస్తారనే వార్తలో వాస్తవం లేదన్నారు. కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఏదైనా రేషన్ షాపునకు వెళ్లి తమ వేలిముద్ర లేదా ఐరిష్ నమోదు చేసుకోవడం తప్పనిసరన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉండేవారు తమకు సమీపంలోని షాపులో ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చన్నారు. వృద్ధులు, పిల్లలకు బయోమెట్రిక్ సమస్యలు ఉంటే ఆధార్ కేంద్రంలో వివరాలు అప్‌డేట్ చేయించుకోవాలని అధికారులు సూచించారు.ఈ కేవైసీ చేయించుకుంటే రేషన్ బంద్ అనేది అబద్ధం ప్రక్రియపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ%-%కేవైసీ చేసుకుంటే రేషన్ బియ్యం నిలిపివేస్తారని, కార్డులు రద్దవుతాయని వస్తున్న వార్తల్లో నిజం లేదని పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.రేషన్ బియ్యం పంపిణీకి, ఈ%-%కేవైసీ ప్రక్రియకు ఎటువంటి సంబంధం లేదని ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఈ ప్రక్రియ కేవలం లబ్ధిదారుల వివరాలను ధ్రువీకరించుకోవడానికి మాత్రమే చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ%-%కేవైసీ పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎటువంటి గడువును విధించలేదు. లబ్ధిదారులు తమకు వీలైన సమయంలో ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. కానీ తప్పని సరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కసారైనా రేషన్ షాపుకు వెళ్లి తమ వేలిముద్రలు లేదా ఐరిష్ గుర్తులను నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఇది భవిష్యత్తులో పథకాల పారదర్శకతకు ఉపయోగపడుతుంది.

క్షేత్రస్థాయిలో ఈ%-%కేవైసీ నిర్వహించే సమయంలో అనేక సమస్యలు ఎదురవుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లల వేలిముద్రలు బయోమెట్రిక్ యంత్రాల్లో సరిగ్గా పడటం లేదు.వేలిముద్రలు నమోదు కాని వారు ముందుగా ఆధార్ కేంద్రానికి వెళ్లి తమ బయోమెట్రిక్ వివరాలను, ఫోన్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వేలిముద్రలు అస్సలు పడని పక్షంలో, ఐరిష్ ఆధారంగా కేవైసీ పూర్తి చేసే సదుపాయం కూడా అందుబాటులో ఉంది.ప్రభుత్వం ఈ%-%కేవైసీ ప్రక్రియను చేపట్టడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం.. నిజమైన లబ్ధిదారులకు మాత్రమే బియ్యం అందేలా చూడటం ప్రభుత్వ బాధ్యత. కార్డులో పేర్లు ఉండి, చనిపోయిన వారు లేదా వివాహమై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను తొలగించడానికి ఇది ఉపయోగపడుతుంది. దీనివల్ల ప్రభుత్వానికి వృధా ఖర్చు తగ్గుతుంది.బతుకుదెరువు కోసం లేదా చదువుల కోసం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు తమ సొంత గ్రామానికి రావాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలోని ఏ రేషన్ షాపులోనైనా తమ ఆహార భద్రత కార్డు సంఖ్యను చూపించి ఈ%-%కేవైసీ పూర్తి చేసుకోవచ్చు. సుమారు పదేళ్లుగా రేషన్ కార్డుల డేటాలో మార్పులు చేయలేదు. ప్రస్తుత ఈ%-%కేవైసీ ద్వారా ప్రతి వ్యక్తి వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల సిస్టమ్ మరింత పటిష్టంగా మారుతుంది.విద్యార్థులు హాస్టళ్లలో ఉంటున్న పక్షంలో.. వారు ఉంటున్న ప్రాంతానికి సమీపంలోని రేషన్ డీలర్‌ను సంప్రదించి కేవలం ఐదు నిమిషాల్లో ఈ ప్రక్రియ ముగించవచ్చు. పనులు మానుకుని గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదని, నిదానంగా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని పౌరసరఫరాల శాఖ భరోసా ఇస్తోంది.

# దోపిడీలకు హాట్‌స్పాట్‌లుగా మారిన నేషనల్ హైవేలు

**నిజామాబాద్**:పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి, కొందరు దుండగులు యథేచ్ఛగా రాష్ట్రంలోని జాతీయ, అంతర్రాష్ట్ర రహదారులపై వెళ్లే వాహనాలను లూటీ చేస్తున్నారు. ముఖ్యంగా కరా?టక, మహారాష్ట్ర సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతాలైన ఉమ్మడి మెదక్ జిల్లా?తో పాటు వికారాబాద్? జిల్లాలు ఈ దోపిడీలకు అడ్డాగా మారాయి. తాజాగా నిజామాబాద్? జిల్లాలోని ఇందల్వాయిలో మంగళవారం రోజు రాత్రి వేళలో దుండగులు ఒక లారీ డ్రైవర్?ను హత్య చేసి, లారీతో పరారయ్యారు. ఇటీవల కాలంలోనే, ఈ తరహా పరిస్థితులు నాలుగు జిల్లాల్లో వెలుగు చూశాయి.ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల మీదుగా 65వ జాతీయ రహదారి అయిన ముంబయి నుంచి హైదరాబాద్, 44వ కశ్మీర్ నుంచి కన్యాకుమారి, 161వ అకోలా నుంచి నాందేడ్ వెళ్లే జాతీయ రహదారులు వెళ్తున్నాయి. వీటితో పాటు జహీరాబాద్ నుంచి బీదర్ వెళ్లే అంతర్రాష్ట్ర రహదారి కూడా పయనిస్తోంది. ఆయా మార్గాల్లో దోపిడీలు, చోరీలు ప్రయాణికులతో పాటు స్థానికులను సైతం ఆందోళనకు గురిచేస్తున్నాయి.గత కొద్దిరోజులుగా ఈ జిల్లాల్లో జరిగిన పలు దోపిడీలుపాన్?మసాలాతో వెళ్తున్న ఒక లారీని న్యాల్?కల్ మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో అడ్డగించి, డ్రైవర్?పై దాడి చేసి, రూ.20 లక్షల విలువైన సరకుతో పాటు రూ.40 వేలు దోచుకెళ్లారు.బూచినెల్లి శివారు ప్రాంతంలోని ఒక పెట్రోల్ బంక్? వద్ద ఓ కుటుంబం కారులో నిద్రిస్తున్న సమయంలో అద్దాలు ధ్వంసం చేసి మహిళ ఒంటిపై ఉన్న ఆభరణాలు లాక్కెళ్లేందుకు ప్రయత్నించారు.44వ జాతీయ రహదారి(కశ్మీర్? నుంచి కన్యాకుమారి)లో తూప్రాన్? బైపాస్? రోడ్డుపై ఆగి ఉన్న ఒక లారీలో డ్రైవర్?, క్లీనర్? నిద్రిస్తుండగా దుండగులు వారిపై దాడి చేసి దోచుకున్నారు.పర్యవేక్షణ లేకనే : ఈ ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో జాతీయ, అంతర్రాష్ట్ర రహదారులపై భద్రత కొరవడిందని స్పష్టమవుతోంది. హైవేలపై రాత్రిపూటే ఎక్కువ ప్రయాణాలు, సరకు రవాణా సాగుతుంది. దోపిడీదారులకు కూడా ఈ చీకటి సమయం దోచుకోవడానికి అదనుగా మారింది. దీనికి తోడు ప్రధాన కూడళ్లు తప్ప ఇంకెక్కడా దారిపొడవునా సీసీ కెమెరాలు, పోలీసుల పెట్రోలింగ్ లేనందున దుండగులు రెచ్చిపోతున్నారు. లారీలకు అడ్డుగా వెళ్లి, డ్రైవర్ కళ్లకు టార్చ్?లైట్? వేసి, వాహనాన్ని ఆపగానే దాడి చేసి దోచేస్తున్నారు.హైవేలపై వారికివే అడ్డాలు : జాతీయ రహదారులపై సాధారణంగా సుదూర ప్రయాణం చేసే ప్రయాణికులు అక్కడక్కడ రోడ్డు పక్కకే ఉండే దాబాల్లో తినడానికో, సేదతీరడానకో వాహనాలను నిలుపుతుంటారు. ముఠా సభ్యుల్లో కొందరు ఇలాంటి దాబాలు, టోల్?గేట్ల వద్ద పహారా కాస్తారు. ఆగి ఉన్న వాహనాల్లో నగదు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువలు ఉంటే మిగితా వారికి సమాచారమిస్తారు. అంతా ప్రణాళిక ప్రకారంగా, చోరీ చేయగానే వారు నిర?యించుకున్న దారుల్లో తప్పించుకుంటున్నారు. ప్రయాణికులు వీటిని పాటించాలి :వాహనాన్ని ఆపి ఉంచినప్పుడు కూడా డోర్లు లాక్? వేసి పెట్టుకోవాలి.కొత్త ప్రదేశాల్లో ప్రయాణించేటప్పుడుహైవేలపై రాత్రిపూటే ఎక్కువ ప్రయాణాలు, సరకు రవాణా సాగుతుంది. దోపిడీదారులకు కూడా ఈ చీకటి సమయం దోచుకోవడానికి అదనుగా మారింది. అనుమానస్పద వ్యక్తులకు లిఫ్ట్ ఇవ్వకూడదు.నిర్మానుష్య ప్రాంతాల్లో అత్యవసరమైతేనే వాహనాన్ని ఆపాలి.విశ్రాంతి కోసం ఆపాలనుకుంటే పెట్రోల్? బంకుల్లో గానీ నిర్దేశిత ప్రాంతాల వద్దే నిలపాలి.అమెరికాలో ఇలా అలర్ట్ అవుతారు : అమెరికాలో ప్రతి వాహనం నంబరు ప్లేట్?ను స్కాన్? చేసే సిస్టమ్? అందుబాటులో ఉంది. దీని ద్వారా దొంగిలించిన వాహనాలు హైవేలపైకి వస్తే వెంటనే పోలీసులకు సంకేతం అందుతుంది. జాతీయ, అంతర్రాష్ట్ర రహదారులపై నిర్మానుష్య ప్రాంతాల్లో అనుమానస్పద వాహనాల కదిలికలను గుర్తించేందుకు ఏఐ ఆధారంగా పనిచేసే కెమెరా టవర్లు ఉంటాయి. ఇవి అలాంటి వాహనాల గురించి పోలీసులకు సమాచారం అందించి అప్రమత్తం చేస్తాయి. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల దగ్గర పకడ్బందీ గస్తీ ఉంటుంది.

# కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 20న బోధన్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి జి. నడిపి భూమయ్య తెలిపారు. గురువారం ఎల్.బి.ఎస్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 20న ఉదయం 11 గంటలకు శంకర్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు జె.వి. చలపతిరావు, జిల్లా కార్యదర్శి ఆకుల పాపన్నలు ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగిస్తారని వివరించారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానంలో ఎర్రజెండా ఎప్పుడూ పేదల పక్షానే నిలిచిందని అనేక హక్కులను పోరాటాల ద్వారా సాధించుకున్నామని భూమయ్య కొనియాడారు. ఈ సుదీర్ఘ కాలంలో ఎదురైన ఒడుదొడుకులను సమీక్షించుకుని, భవిష్యత్ లో బలమైన ప్రజా ఉద్యమాల నిర్మాణానికి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ శతాబ్ది ఉత్సవ ర్యాలీకి ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, బుద్ధిజీవులు మరియు పార్టీ



కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎల్. చిన్న పర్వయ్య, పిరోల్ల పోశెట్టి, గౌతమ్ కుమార్, ఎస్. సుధాకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో వైభవంగా గంగామాత వార్షికోత్సవం







**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వెలసిన గంగా మాత ఆలయ ఐదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయం వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య హోమం, యజ్ఞ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. సాయంత్రం వేళ గ్రామ ఆడపడుచులు నిర్వహించిన 'గంగా హారతి' కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సర్పంచ్ ఉదారత – షెడ్డు ప్రారంభం: ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పురముల హనుమంతు – గంగమణి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ తన సొంత నిధులు రూ. 1 లక్ష వ్యయంతో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఆలయ షెడ్డును ప్రారంభించారు. తన పదవీ కాలం ప్రారంభంలోనే ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గ్రామస్థులు కొనియాడారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించిన సర్పంచ్ పురముల హనుమంతుతో పాటు ఉప సర్పంచ్ నందకి శేఖర్‌ను గంగపుత్ర సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులను, సంఘ కార్యవర్గ సభ్యులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు మంగలపాటి లింగం, ఉపాధ్యక్షులు నందకి సాయిలు, సెక్రెటరీ బూర్గం శంకర్, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గేటు దాటాలంటే 'గండం' గడవాల్సిందే!

- ఎడపల్లి రైల్వే క్రాసింగ్‌లో ఇరుక్కుపోయిన భారీ లారీ
- ప్రయాణికుల చుక్కలు చూపిస్తున్న రైల్వే గేటుది

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 18(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండల కేంద్రంలోని రైల్వే గేటు ఇప్పుడు వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. గురువారం ఉదయం భారీ లోడుతో వెళ్తున్న ఓ లారీ రైల్వే క్రాసింగ్ వద్ద ఇరుక్కుపోవడంతో గంటల తరబడి రాకపోకలు నిలిచిపోయాయి. ఎత్తు పెరిగింది.. కష్టం పెరిగింది: ఇటీవల రైల్వే ట్రాక్ సమీపంలో కొత్తగా తారు రోడ్డు వేసిన అధికారులు, గేటు లోపల ఉన్న స్పీడ్ బ్రేకర్ల ఎత్తును అశాస్త్రీయంగా పెంచారు. రోడ్డు మట్టానికి, స్పీడ్ బ్రేకర్ల ఎత్తుకు పొంతన లేకపోవడంతో భారీ వాహనాలు ట్రాక్ దాటే క్రమంలో మధ్యలోనే నిలిచిపోతున్నాయి. లోడుతో ఉన్న లారీలు ఈ ఎత్తును ఎక్కలేక మొరాయిస్తున్నాయి. ఫలితంగా గేటు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. రైల్వే గేటు లోపలే వాహనాలు మొరాయిస్తుండటంతో అటు రైళ్ల రాకపోకలకు, ఇటు వాహనదారులకు పెను ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. రైల్వే అధికారులు ఇప్పటికైనా స్పందించి,



గేటు లోపల అడ్డంకిగా మారిన స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సొంత ఇల్లు లేని వారికి భారీ శుభవార్త కేవలం రూ.11.25 లక్షలకే ఫ్లాట్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ బోర్డు సామాన్యుల సొంత ఇంటి కలను నిజం చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా ఖమ్మం పట్టణంలో కేవలం రూ. 11.25 లక్షలకే ఒక అద్భుతమైన ఫ్లాట్‌ను సొంతం చేసుకునే అవకాశాన్ని అల్పాదాయ వర్గాలకు కల్పించింది. ప్రైవేటు రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ.. ప్రభుత్వం ఇంత తక్కువ ధరకే నివాస యోగ్యమైన ఫ్లాట్లను ప్రకటించడం మధ్యతరగతి ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తోంది.ఖమ్మం నగరంలోని అత్యంత డిమాండ్ ఉన్న శ్రీరామ్ హిల్స్ ప్రాంతంలో మొత్తం 126 ఫ్లాట్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక్కడ ధరలు రూ. 11.25 లక్షల నుండి ప్రారంభమై రూ. 19 లక్షల వరకు మాత్రమే ఉండటం విశేషం. బహిరంగ మార్కెట్ ధరలతో పోలిస్తే ఇది సగం కంటే తక్కువ ధర కావడం గమనార్హం. కేవలం ఖమ్మమే కాకుండా.. హైదరాబాద్ , వరంగల్ నగరాల్లో కూడా హౌసింగ్ బోర్డు ఫ్లాట్లను అందుబాటులోకి తెచ్చింది. ఐటీ హబ్ సమీపంలోని గచ్చిబౌలిలో 111 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి ధర రూ. 26 లక్షల నుండి రూ. 36.20 లక్షల వరకు ఉంది. రైల్వే స్టేషన్ సమీపంలోని అపార్ట్‌మెంట్లలో 102 ఫ్లాట్లు ఉండగా.. వీటి ధర రూ. 19 లక్షల నుండి రూ. 21.50 లక్షల వరకు నిర్ణయించారు.ఈ ఫ్లాట్లు ప్రత్యేకంగా అల్పాదాయ వర్గాల కోసం కేటాయించారు.అంటే దరఖాస్తుదారుని వార్షిక ఆదాయం రూ. 6 లక్షల లోపు ఉండాలి. ఈ ఇల్లు 450 చదరపు అడుగుల నుండి



650 చదరపు అడుగుల వైశాల్యం కలిగి ఉంటాయి. దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యంత పారదర్శకంగా లాటరీ పద్ధతిలో విజేతలను ఎంపిక చేస్తారు. ఆసక్తి గల వారు ఆన్‌లైన్ ద్వారా లేదా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతం తెలిపిన వివరాల ప్రకారం.. లాటరీ ప్రక్రియ అనేది జనవరలో జరుగుతుంది. అంటే.. జనవరి 6న గచ్చిబౌలి ఫ్లాట్ల లాటరీ, జనవరి 8న వరంగల్ ఫ్లాట్ల కేటాయింపు, జనవరి 10న ఖమ్మం శ్రీరామ్ హిల్స్ ఫ్లాట్ల లాటరీ తీస్తారు.సాధారణంగా గృహనిర్మాణ మండలి(హౌసింగ్ బోర్డు) నిర్మించే ఇళ్ళు నాణ్యతతో కూడి ఉంటాయి. ఇప్పుడు విక్రయిస్తున్నవి 'ఎక్కడ ఉన్నవి అలానే' అన్న ప్రాతిపదికన విక్రయిస్తున్నప్పటికీ.. ఇవి ఇప్పటికే అభివృద్ధి చెందిన గేటెడ్ కమ్యూనిటీలలో ఉండటం లబ్ధిదారులకు అదనపు ప్రయోజనం. విద్యుత్, తాగునీరు, రవాణా సౌకర్యాలు పుష్కలంగా ఉన్న ప్రాంతాల్లో ఇవి ఉండటంతో భవిష్యత్తులో వీటి విలువ మరింత పెరిగే అవకాశం ఉంది. మరిన్ని వివరాల కోసం హౌసింగ్ బోర్డు అధికారిక

